# పత్రిక ప్రకటన

నంద్యాల: డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన అభ్యర్థులకు దుబాయ్ (UAE) దేశంలో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి. నెలకు AED 4000 - 5000 సంపాదించే అవకాశంగల టాక్షి డ్రైవర్స్ (Taxi Drivers) ఉద్యోగాల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. భారతీయ డ్రైవింగ్ లైసెన్స్ (Indian Driving Licence) కలిగిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి గల అభ్యర్థులు 28-06-2026 తేదీలోపు క్రింది లింక్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు: (https://naipunyam.ap.gov.in/user-registration?page=program-registration) తదుపరి 29-06-2026 వ తేదిన ఇంటర్వ్యూలు జరుగును. ఈ విషయాన్ని శ్రీ పి. సోమ శివా రెడ్డి,.జిల్లా ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి అధికారి, నంద్యాల జిల్లా వారు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ఉద్యోగాలకు పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులు కనీసం SSC విద్యార్హత కలిగి ఉండాలి. అలాగే చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ మరియు సంబంధిత రంగంలో కనీసం 2 సంవత్సరాల అనుభవం ఉండాలి. అభ్యర్థుల వయస్సు 25 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.

ఆసక్తి గల అభ్యర్థులు skillinternational@apssdc.in కు మెయిల్ ద్వారా తమ resume పంపగలరు, కమాండ్ కంట్రోల్ ఫోన్ నెంబర్లు 9988853335, 8712655686, 8790118349 & 8790117279.

P. S... 10/6/2026

జిల్లా ఉపాధి నైపుణ్యాధికారి
నంద్యాల జిల్లా
10-6-26